గోలకొండ పత్రిక

103552

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2185

సంపుటము ౨ | ప్రభవ సంవత్సర మాఘ శు॥ ౬ శనివారము (౨౯ జనవరి ౧౯౨౭) | సంచిక ౭౨

జపానులో అస్పృశ్యత

(యాత్రికుడు)

జపానులో నొక అస్పృశ్య తెగగలదు. ఈ జాతివారిని ఏటా (అశుభులు) యనియు, హీనిన్ (అమానుషులు) యనియు పిలుతురు. వీరు దారిలోని బోవునపుడు, గ్రామవాసులు వీరిని గాంచి నాలుగు వేళ్లను పైకెత్తెదరు. అట్లు చేయుటలో వీరు హీనిన్ వారు, (పశువులు) అని తిరస్కారభావము ప్రకటించుటయే. వీరి సంఖ్య ఖచ్చితముగ తెలియదుగాని వీరు ౧౫ లక్షలనుండి ౩౦ లక్షలవఱకుందురని యుంచనా వేయబడి యున్నది. వీరిని యుగయుగములుగ జాతి నాచారము మన్యముగ చూచుచుండియు వచ్చుచున్నది శాసనముగాని, సాంఘిక కట్టుబాటుగాని దీని నడంప జాలకపోయినది.

పుట్టు పూర్వము

ప్రాచీన కాలములో, వీరవలంబించెడి వృత్తులవలన వీరికీ కళంకము గలిగినది. పశువులను జంపుట, తోళ్ల నొలుచుట, చర్మపు వస్తువుల తయారు చేయుట, హంతకులనురికీయుట, పీనుగుల బూడ్చుట యిత్యాదికార్యములు వీరు చేయుచుండిరి. హింసపఘోర పాపముగ నెంచు బౌద్ధ దేశములో నిట్టిపనుల జేయువారిని సంఘమునుండి వెలివేయుట సహజము కదా!

ఈ బహిష్కారము బౌద్ధ మతమునకు పూర్వమే (అనగా క్రీ॥ శ॥ ౫౫౨ కు పూర్వము) యుండెనని కొందఱి పండితులు అభిప్రాయపడుచున్నారు. జపానులో పుట్టు మొదట నాచరణలోనున్న షింటో మతమున వీరు అపవిత్రులై యుండవలెనని ముఖ్య శాసనము. చావు వలనను, రోగము వలనను, అంగవైకల్యము కలిగినందువలనను ప్రజలు అపవిత్రులయ్యెదరని వారి నమ్మకము. ఈ మూడును ఘోరమగు అపవిత్ర కార్యములని వారి మతము. అట్టియెడ ,,ఏటా'' వారిని దూరముగ నుంచుటలో వింతలేదు.

ఈ సంఘము పుట్టుకను గూర్చి సంప్రదాయము వేరు విధముగ చాటుచున్నది పూర్వము జపానులో యుద్ధములో చెఱగొన్నవారిని, ఘోర నిందితులను, హంతకులను హీన కృత్యముల జేయ ప్రత్యేకించి యుంచిరి. వారినుండి యీ సంఘము ఉత్పత్తి యయ్యెనని యొకవాదము.

౧౮౭౧ సం॥ న విముక్తి సూచన

౧౮౭౧ సంవత్సరమున మైజీ చక్రవర్తి జాతి విశేషముల నన్నిటిని యంతమొందించు చట్టముల నొకశాసన మేర్పఱచెను. దీని వలన స్మృతి తరగతులంత వేరని కృషీవలులు, వర్తకులు, పరిశ్రామికులు మున్నగువారిని హీనిన్ జాతితో సహా నొక్క నిమ్న తరగతిగ నియమించెను. ఎటా తెగవారి శాసనము నామమాత్రముగ నవతలలో వెసగడెను. కాని వారి యాశలన్నియు ఆనాటి కాలములో నీటి పాలాయెను. వీరిని ,,నూతన నిమ్నజాతి'' అని వెంటనే పై తరగతుల వారు ప్రత్యేకించిరి. వారిని ప్రత్యేక ప్రాంతములలో నుండ నిర్బంధించిరి. అట్టి ప్రాంతములు ౫౯౦౨ లెక్కింపబడి యున్నవి. వారిని సాంఘిక జీవనమునుండి బహిష్కరించిరి. కూలి జాతిగా వారినేర్పఱచిరి. మఱి ౫౦ సం॥ లీ జాతివారి సాంఘిక దౌర్జన్యమును సహింపవలసి వచ్చెను.

౧౯౨౨ సం॥ పు తిరుగుబాటు

కాని క్రమేణ వీరిలో నొక సంచలనము కలుగజొచ్చెను. గత ౫౦ సం॥ లలో జపానొక క్షుద్ర దేశమునుండి సామ్రాజ్యాధికారము సంపాదించెను. రాజకీయ సాంఘిక ఆర్థిక వైదిక రంగములలో చప్పుచేప్పున సత్వరాభివృద్ధి గాంచెను, అది యిప్పుడు మున్నగు పాశ్చాత్య రాజ్యములతో సరి సమానముగ ప్రతిపత్తి సంపాదించెను. ఈ జాతీయ ప్రబోధనము నిమ్న జాతివారిని కూడ లేపెను. నిర్బంధ ప్రాథమిక విద్య వీరి యజ్ఞానమును తొలగింప జొచ్చెను. నిర్బంధ సైనిక శిక్ష, సైనిక సేవ వీరికొక ప్రతిపత్తి నొసగెను. సర్వజన ,,వోటు'' శక్తి వీరికి రాజకీయ స్వాతంత్ర్యమొకటి యేర్పఱచెను. పత్రికా ప్రచారము వీరి విమోచన ప్రయత్నములకు తోడ్పాటు నొసగెను.

౧౯౨౨ వ సం॥ న ౨౫౦౦ ఏటాజాతి ప్రతినిధులు క్యోటో నగరమున సమావేశమయి ,,సుయిహేయిషా'' (సర్వసమ బావ) సంఘమునొకటి స్థాపించిరి. సమిష్టి ప్రయత్నము వలన విమోచన బడయుట ఈ సంఘముయొక్క ముఖ్యోద్దేశము. ఆర్థిక స్వాతంత్ర్యము, వ్యక్తి స్వాతంత్ర్యము మున్నగువాని గూర్చి పోరాడుమని స్వసాంఘికుల హెచ్చరించుచున్నది. ,,మనపూర్వులు స్వాతంత్ర్యముకై పోరాడలేక వారు తమ వృత్తులకు బలియయిరి. పశువుల తోళ్లతో సహా వారు తమ తోళ్లను ఒలుచుకొనిరి. వారిని నిందించిరి నిరసించిరి గర్హించిరి. కానివారు సహనము వహించిరి. మన యిప్పుడా నిరదను కొనసాగెను. అదాస్యమును తొలగింప వలెను'' ఇది వారి యుపన్యాస ధోరణి. ఈ సంఘము ఒక ప్రత్యేక జెండా యేర్పఱచినది. రక్తవర్ణరంగమున ముండ్ల కిరీటము దానిపై చిత్రించిరి. వారి ప్రబోధ వాక్యము ,,౩౦ లక్షల సోదరులారా! ఏకమవ్వుడు! దానంజేసి మీ దాస్యము తప్ప నింకేమియు పోదు.''

ఈ యుద్యమము మిక్కిలి క్రమముగ వృద్ధిగాంచెను. ఇప్పుడీ సంఘమున ౨ లక్షల సభ్యులుగలరు. ఈ సంఘమువారు కేవలము ఉపన్యాసములతో తనివి తీర్చుకొనుట [illegible] నమున వెలిబుచ్చి యున్నారు ——

"ప్రత్యేక జాతిగా గాని, అస్పృశ్యులని గాని పలుకకేతను, శాశ్వత రూపముగను మహోన్నతమయిన తరాలనాడినచో అట్టి నింద్యులు శిక్షింపుటకు వేము తగు చర్య గొందుము" ఈ తీర్మానమును క్రమముగ ముగ వారు ప్రవర్తించు చున్నారు. అందుచే యితర సాంఘికులకును, వీరికిని పోరాటములు తఱచుగ జరుగు చుండును. వీరు అహింసా ప్రతిపాలంబికులు గారు. తమ ఆత్మ గౌరవమునకు లోటు కలిగించువారిని కెల్ల నెదురొడ్డి పోరాడు చున్నారు. ఈ నిషిద్ధజాతి కన్య యొకతె పెండ్లికి బోవుచుండ నొక పెద్ద మనిషి తన చేతికఱ్ఱ నాలుగున ఎత్తెను. ఈ విషయమునకు "సుయి హేయిష" సంఘమువారు సహింప నొల్లక, యానిందితుని క్షమాపణ కోరుమని నిర్బంధించిరి. అతడట్లు చేయలేదు. వెంటనే సుయి హేయిష సంఘము వారంతయు, యీప్రాంతపు "కొక్సుయి" లేక "జాతీయ భావరక్షక సంఘము" వారికిని పోరు జరిగెను. సుయిహేయిష సంఘము వారు పరిసర గ్రామములనుండి స్వజాతి వారిని రప్పించిరి. రెండు దినముల వఱకు దొమ్మి, పోట్లాట జరిగెను. పోలీసు వారేమియు చేయజాలక పోయిరి. తుదకొక పటాలము వచ్చి శాంతి నెలకొల్పెను. పోట్లాటకు కారకుడగు ఆ పెద్దమనిషి సుయిహేయిష వారు కోరినట్లు క్షమాపణ వేడుకొనెను.

చదువు చాలించి యింటికి పోవు విద్యార్థుల పక్షమున, వారిలో పెద్ద యొకడు ఒక చిన్న ఉపన్యాసమును చివర దినమున నిచ్చుట జపాను పాఠశాలలోని యాచారము. ఆ ఉపన్యాసము మొట్టమొదట ఉపాధ్యాయుల సన్మతి బడసినదై యుండును. విద్యాదానమునకు కృతజ్ఞత దెలుపునట్టి ఉపన్యాసము నొకప్పుడొక నిమ్నజాతి బాలుడివ్వవలసి వచ్చెను. ఆతడాచార సమ్మతమగు నాలుగు మాటలు చెప్పి పిమ్మట తన సంఘము వారిని ఉపాధ్యాయు లెట్టుల అవమానముగను, నీచముగను జూచుచున్నారో ప్రకటింప జొచ్చెను. పాఠశాలాధికారులందఱు తెల్లబోయిరి. సభలో గందరగోళము చెలరేగి, యాగిపోయెను.

మొన్ననే యింకొక సంగతి జరిగెను. నిర్బంధ సైనిక సేవ యితర జాతులతో సహా యీ సంఘము వారికిని గలదని చెప్పియుంటిని. సైనికులకు నీ ద్రోహుల కొఱకు సరిహద్దుమున జరుగు విందులకు, ఉత్సవములకు ఏ జాతి వారిని రానిచ్చిరి. ఇట్టి ప్రవర్తన పట్ల తమ యసమ్మతిని తెల్పుచు క్రిందటి సంవత్సరము కిటాహార యను నిమ్నజాతి సైనికుడు స్వజాతి వారిని ప్రోగుచేసి, తమ బాధాలతో సైనికుల బారక్సు చుట్టు ఊరేగింపు జరిపెను. ఈయేడు కిటాహార, జపాను చక్రవర్తి, సైన్యము పరీక్షించుచు చున్నప్పుడు తనతోడి సైనికులు తన్ను మాలవానిగ తూలనాడు చున్నారనియు, ఉన్నతోద్యోగులు తన మొఱలాలించుట లేదనియు, కిటాహార పత్రము సమర్పించుకొన ప్రయత్నించెను. మామూలుగా చక్రవర్తికి సైనికులు తమ కష్టముల విన్నవించుకొన గూడదని యొక శాసనము గలదు. ఈ శాసనము నుల్లంఘించినందులకు కిటాహార కొక సంవత్సరము కారాగార శిక్ష విధింప బడెను. కాని యితని మొఱ నిజమయిన దగుటచే యిట్టి విభేదములుండ కూడదని సైనికులకు సైనిక మంత్రి ఉత్తరువు చేసెను. కెప్టెనుకు జరిమానాయును, ౩౦ దినముల బారక్సులో నిర్బంధనయు, విధింప బడెను. కొందఱు, కర్నలు, బ్రిగేడు కమాండరువరకును చీవాట్లు తగిలెను.

ప్రభుత్వపు సానుభూతి

ఇట్లు నలుగడల నిమ్నజాతులు స్వాతంత్ర్య సమరము సాగించు చున్నారు. ఉదార స్వభావులగు ఉన్నత తరగతుల వారిలో నీబహిష్కార భావము తగ్గిపోవు చున్నది. ప్రభుత్వము వారుకూడ నిమ్నుల నవలంబించు చున్నారు. జపాను రాజ్యాంగ సంస్కృతి సంఘము వారి ప్రతినిధుల వినతుల సాదరముతో నాలకించు చున్నారు. నేటి ప్రధాన మంత్రియగు

శరన్ బనా కోగారు ఈ సంఘమునకు జేరిన ముగ్గురు ప్రతినిధులకు ఉద్యోగ రీత్యా విందు నొసగిరి. ప్రజల లో సర్వ సమభావ ముంచవలెనని యెంచి, జహాను తాలూకాలో తాల్లూకాల కెజినల కన్పయించుచున్న "...." (ఉత్తమ తిరగతి వాదం) యను శబ్దము వాడుకలో నుండకూడదని శాసించిరి. ప్రతి సంవత్సరము దొరతనమువారు సుమారు 3 లక్షల రూపాయి లు అస్పృశ్యుల యభివృద్ధికై వెచ్చించుచున్నారు. ఇట్లు ప్రజలలో సర్వ సమభావము పెరుగుచుండుట, విశాలహృదయ సుయిహోయిష్ట సంఘమువారు సలుపు చుండు ప్రబల ప్రయత్నములు, ఈహీన సంఘముందర కు ప్రబోధము, ప్రభుత్వమువారి సానుభూతి, అన్నియు కలిసి వీరికి త్వరలో విముక్తి నొసగ గలవని యాశగలను.

---

౬ వ ఆంధ్ర కళావంతుల సంఘ సంస్కారణసభ

అధ్యక్షోపన్యాసము

సోదర సోదరీమణులారా!

పూర్వము మన సంఘము ఎందుకుగాను యేర్పాటు చేయబడినదను విషయము విశేషముగా చర్చింప నక్కరలేదు. అయిన నప్పటి పరిస్థితులలో యిట్టి యేర్పాటు అవశ్యకముగా నుండెనని మాత్రము సూచింప వచ్చును.

కాని కాలము మారిపోయినది. కాలముతో పాటు సంఘధర్మములు కూడ మారుచున్నవి. మన సంఘముకూడ మారవలసిన అవశ్యకత వచ్చినది. మన సంఘము యొక్క ప్రస్తుతపు స్థితియే సంస్కారణావశ్యకతను చాటి చెప్పుచున్నది.

కళావంతుల సంఘమిప్పుడు భోగిములను సర్వానుస్థైనది. పూర్వము కళావంతులు కళలందు నిపుణత గడించిన వారుగా నుండిరి. అట్టి వారిక మర్యాదలు కూడ అధికముండెవి. ఇప్పుడు వారిలో కళాజ్ఞానము శూన్యమై పోయినది. కేవలము ధనలోభులై దేహమును అమ్ముకొనెడి వారుగా నున్నారు. ఇట్టి స్థితిలో నున్న వారికి నితరు లేరీతిగా గౌరవము నిచ్చెదరో మీరే యోచింపుడు. పూర్వము మర్యాదగా మెలగుచుండిన వారిని నేడేల హీనముగ చూచుచున్నా రు? ఈ మార్పునకు కారణమేమియని యోచింపవలసి యున్నది. కొంతవరకు యితరుల భావముల మారి యుండవచ్చును. కాని ముఖ్య కారణములు మనలోని దురాచారములే. ఇవియేవని గమనించి వానిని సవరణ జేసికొనుటకు మనకు మంచిస్థితి రానేరదు.

మన సంఘమునకు ఎక్కువ కళంకమును తెచ్చునది చిన్న బాలికలను వ్యభిచారముకొరకు నియోగించుట. మనలో కొందరు పెద్దవారు యేమియు నెరుగని పసిపిల్లలను యీనీచ వృత్తిలో దించుచుండుట శోచనీయము. అందువలన పిల్లలులేనివారు కూడ యితరజాతుల నుండి శిశువులను విక్రయించుకొని పెంచుచుండుట కూడ జరుగుచున్నది. యిట్టి వారు తమంతట తాము పాపము నొడిగట్టుకొనుచున్నారను నిరంకుశమైనను చేయుచున్నారు. అయినను తప్పిదము పూర్తిగా వారిది కాదు. పద్ధతి ననుసరించి వారు నడుచుచున్నారు. పద్ధతి మారిన యెడల వారును సన్మార్గ ప్రవర్తకులయ్యెదరు.

ఈ పద్ధతి పోగొట్టవలెనన్న రెండు మార్గము లున్నవి. మొదటిది మన బాలికలను వివాహము జేయుటకు మనమే నిశ్చయించుట, రెండవది సర్కారు వారు ఈ వృత్తిని చట్టరీత్యా బహిష్కరించుట. మొదటి పద్ధతిని ఇటీవల కొంతమంది అవలంబించుచున్నారు. కాని యింకను పూర్వాచార పరాయణులు కొందరు క్రొత్త మార్గమును త్రొక్కిన నేమికీడు సంభవించునో అని యనుమానపడుచున్నారు. అట్టివారిని తిరస్కరించక మంచి మాటలతో క్రమేణ వారి అభిప్రాయములు మార్చవలసి యున్నది. ప్రారంభమున నిది కష్టసాధ్యముగ తోచవచ్చును. కాని సంస్కార ప్రియులు కొంతకాలము పరిశ్రమ చేసినచో నెరవేరగలదు. ఈ దురాచారమును మాన్ప సర్కారు వారు ఇదివరకే చట్టమేర్పాటు చేసియున్నారు. కాని దానిని నిర్బంధముగా జారీలో నుంచలేదు. అందువలన చట్టముండియు ప్రయోజనకారిగాక యున్నది. ఈ విషయమున నిటీవల డాక్టరు ముత్తులక్ష్మమ్మగారు మద్రాసు శాసనసభలో ఆమోదింపజేసిన తీర్మానము ననుసరించి త్వరలో నిర్బంధ చట్టమును తయారు చేయునట్లు గాక యని సర్కారువారిని ప్రార్థించవలసి యున్నది. మనవారిలోని కొందరు దీని యందులకు వ్యతిరేక భావమును గనుబరచినట్లు తెలియుచున్నది. మన ఆదర్శములను గురించి చక్కని ప్రచారము కొంతకాలము జరిగిన యెడల యిట్టి ప్రతిఘటనలు త్వరలో అంతరించగలవు. తీర్మానమును ప్రవేశపెట్టి శాసనసభ వారిచే అంగీకరింపజేసిన డాక్టరు ముత్తులక్ష్మమ్మగారు మనందరియొక్క కృతజ్ఞతకు పాత్రులు. ఇకముందు కూడ సంఘపారిశుధ్యమునకు పరిశ్రమించవలెనని ప్రార్థించుచున్నారము.

దేవాలయములందు నౌకరీలు

మన వారిలో కొందరికి దేవాలయములందు నౌకరీ చేయుటకుగాను ఇనాము లివ్వబడినవి. ఈ నౌకరీలను మానివేసిన యెడల ఇనాముల అనుభవము పోవునను భీతి చాలమందికి గలదు. ఇందులో కొంత నిజము లేకపోలేదు. ఈ నౌకరీ యినాముల కొరకై కొంతవరకు మనవారు ఈ వృత్తిని విడువలేకుండుట. ఈ కారణము చేతనే వున్నపద్ధతిని మార్చుటకు ఇష్టములేక ఇంకను పూర్వమువలెనే నడుచుకొనుచున్నారు. ఈ విషయమున మనమే కొంతవరకు సవరణ చేసుకొనవచ్చును. యిప్పుడున్న మాన్యములు మాకక్కరలేదని విడిచిపెట్టవచ్చును. అట్టివారికి వేరు జీవనోపాయములు దొరకకపోవు. ఇట్టి స్వార్థత్యాగులు కొందరు బయలుదేరినకాని ఈ సంఘము ఉన్నతస్థితికి రానేరదు. కార్యరూపమున చూపబడు నిట్టి నిదర్శనములు ఉపదేశములకంటె ఎక్కువపని చేయగలవు.

ముఖ్యముగ ఈ సంస్కారణమునకు సర్కారువారి సహాయము కావలెను. ఈ సంఘమువారిని బాధపెట్టు చుండవలసిన అభిప్రాయము సర్కారువారికున్న యెడల ఎక్కడెక్కడ నౌకరీ చేయువారలకు ఇనాములున్నవో వారి నన్నింటిని వారి పేరట పట్టాలిచ్చి నౌకరీ శాశ్వతముగ తీసివేయవలెను. అయితే మాన్యముల నిచ్చి తరములు అనుభవించి సంబంధించిన దేవాలయములకు జరిగి నట్లు చేయవచ్చును. ఈ విషయమున తగినచట్ట సవరణలు చేయుట సర్కారువారి విధియైయున్నది. ఈ మార్గము తప్ప వేరు క్రొత్తదైనను యీమార్పు కలిగించుటకు ప్రయత్నించవలెనని సర్కారువారిని శాసన సభ్యులను ప్రార్థించుచున్నారము. ఇందులకు మన సంఘములోని వారినొక్కరిని శాసనసభ్యునిగా నియమించుట ఆవశ్యకము.

బాలుర విద్య

మగవానికి విద్యలేకుండుట మన సంఘమునందు కొంత లోపము. మొదటినుండియు మనలో స్త్రీ ప్రాముఖ్యమే హెచ్చుగ నుండినందున మగవారికి స్వాతంత్ర్యములేదు. వీరు స్త్రీల యనుచరులుగ నుండిరి. గౌరవముగ గణింపబడలేదు. వీరు తమ జీవనముకూడ అమ వారిపై నాధారపడియుండుటచే వ్యభిచారవృత్తిని వృద్ధిచేయుచుండిరేగాని యింతటి నైచ్యమును పాటింపలేదు. కనుక బాలురకు ముఖ్యముగ విద్యనేర్పి స్వతంత్ర జీవనోపాయము కలుగజేసినచో ఈ బానిసత్వమునుండి తొలగిపోగలరు.

గుంటూరు కళావంతుల విద్యాసంఘమువారు మన బాలుర విద్యాభివృద్ధికై గాను చేయుచున్న కృషి ప్రశంసనీయము. ఇట్టి సంఘమొకటి గుంటూరునకు మాత్రమున్న చాలదు. ప్రతి జిల్లాయందును నొక్కొక్కటి యుండి తీరవలయును. లేక దానిని రాష్ట్రీయ సంస్థగ మార్చి అందలి యుపయోగమును అన్ని మండలములవారికి అందునట్లు జేయవలయును.

ఈ యుద్యమమునకు విశేషద్రవ్యము కావలసి యుండును. అందులకు తగిన ప్రయత్నము చేసి ద్రవ్యము సేకరించి విద్యావ్యాప్తి చేయుట మన విధిగా నున్నది. ఆ విద్యానిధికి చందాల రూపముగను మన సంఘముల వివాహకాలములయందు కట్నముల రూపముగను ద్రవ్యము ప్రోగుచేయవలయును. ఎప్పుడు మన బాలురు విద్యావంతులగుదురో ఆనాడు వారి భావములు మారి సంఘ సంస్కరణము వారియందే కదియ కలుగుచున్నది.

బాలికల విద్య

బాలుర విద్యయే ముఖ్యమని ఇంతకుముందు చెప్పితిని. బాలికల విద్య యక్కరలేదా యని కొందరడుగవచ్చును. వారికి విద్యయక్కరలేదని చెప్పుట నా యభిప్రాయము కాదు. బాలురకును, బాలికలకును విద్య సమానముగ గరుపబడవలసినదే. కాని మన సంఘముయొక్క స్థితిని బట్టిచూడ బాలుర విద్యాభివృద్ధియే యిప్పుడు ముఖ్యముగా తోచుచున్నది. బాలికలకు కొంతకాలమువరకును ప్రాథమిక విద్య యుల

పడిన బాలలు. వారికి వివాహము చేయుటకే అత్యావశ్యక కార్యమై యుండుటచేత వారి విద్యాధికల యొక్క యిబ్బందులు కొన్ని చిక్కులేర్పడుచున్నవి. మన బాలురలో నిప్పుడు విద్యావ్యాప్తి చాలవరకు తక్కువ. ఇంక కొందరికైనను గరుడువరకును ఇతర సంఘములతో పాటు పరిశీలించలేము. విద్యావతులయిన బాలికల వివాహమాడుటకు విద్యాసంపన్నులగు జనులనే కోరుదురు. అట్టి యువతులకును ఇప్పటి స్థితిలో దొరకుట కష్టము. ఒకవేళ అట్టి బాలికను వివాహితయౌనేని వరునకు బలవంతముగ వంటబట్టిన వానికి దాంపత్యము సుఖప్రదము కాదు ఈ యిబ్బందులను చాలమందికి స్వతస్సిద్ధముగ తోచవచ్చునేమో గాని ఇది నా యనుభవములోని విషయముగనుక చెప్పసాహసించితినందు లకు మన్నింతురని ప్రార్థన.

శరణాలయము.

మదరాసునందు శ్రీమతి సూబిని పూర్ణతిలకమ్మగారు స్థాపించియుండు శరణాలయమును గూర్చియు, అందులకు చేయవలసిన సహాయ్యమును గురించి కొంత చెప్పదలచుకొన్నాను. నేను స్వయముగా పై ఆలయమును చూచి యుండలేదు గాని శ్రీమతి తిలకమ్మగారి సంఘసేవను గూర్చియు, శరణాలయమును గూర్చియు మిత్రులనుండియు, పత్రికలయందును కొన్ని సంవత్సరములుగ వినుచున్నాను. పై శరణాలయము అనాథ బాలికలకును, పతుప్రస్తుతింపమాని స్త్రీ సత్వశ్రీమయమున జీవయాత్ర గడుపుచుకొను యువతులకును శరణ్యముగ నున్నది. అందుల యోగ్యతను గూర్చి వేరు నిదర్శనములక్కర లేదు. కావున ఈ సంస్థను మన సంఘము పోషించవలసియున్నది. అట్టి శరణాలయము అచ్చటచ్చట స్థాపించుట మన యుద్యమమున కెక్కువ సహాయకారిగ నుండును. శ్రీమతి తిలకమ్మగారు తమ కార్యమును నెరవేర్చ దినదినమునకు కావలసిన ఆరోగ్యములిచ్చి కాపాడుగాక యని కోరుచున్నాను.

పై తీర్పుల కనుగుణ్యముగ మన సంఘమును గురించి సంస్కరణకొరకు నూతన చట్టము గావింపవలసి యుండును. హిందూధర్మ శాస్త్ర ప్రకారము మగవారికి దారపత్యపు హక్కులను ఆయిన మన సంఘములో మాత్రము నేటికిని అమలునందున్న హక్కు సంక్రమించుచున్నది ఇతర సంఘములతో పాటు ఈ హక్కు పురుష సంతతికే చెందునట్లు ప్రభుత్వము వారు శాసనము గావింపవలసి యుండును.

ఇంకను సాంఘికాచారముల పేర కొన్ని దురాచారములును, సురాచారములును మనవారు గావించుచున్నారు సమయాచరణ పేరున మద్యపానము మాంసాహారము గావింపబడుచున్నవి ఇవి సర్వమును హిందూ పద్ధతులకు విరుద్ధమయినవి సాధ్యమయినంతవరకును ఈ రెంటిని మన సంఘమువారు మానవలయునని నా యభిలాష

సభ్యులారా!

మనము చేయవలసిన కార్యము ఎంతయో గొప్పదిగనున్నది. త్వరలో చేయవలసినది కాదు. పట్టి యుపన్యాసములతోను తీర్మానములతోను పని నెరవేరదు ముఖ్యముగ దేశమందంతటను ప్రచారము సలుపవలయున్నది. అందులకు తగినవారిని కావలసిన ధనమును ఏర్పాటు చేయుటావశ్యకము ప్రచారము వలన భావములు త్వరగా మారుచున్నవి. సాధ్యమయినంతవరకు అచ్చటచ్చట ఉపసంఘముల నేర్పాటు చేయుట ఈ సభ వారి కర్తవ్యము.

వివిధ విషయములు

సంస్థానాధీశులకు సలహా ఇచ్చుటకు ౫౩ వేల పౌనులఫీజు

కలకత్తా, జనవరి ౨౧ — స్టేట్సుమెను పత్రిక లండను విలేఖకుడు ఇట్లు వ్రాయుచున్నాడు — సంస్థానాధీశుల విచారణ సంఘమువారి ఎదుట సాక్ష్యమిచ్చుటకై సంస్థానాధీశులకు తగు సలహా ఇచ్చుటకు సర్ లెస్లీస్కాట్ గారు నియమింపబడిరనియు వారికి దినమునకు ౨౦౦ పౌనులు అలవెన్సును మొత్తము ౫౩ వేల పౌనులు ఫీజు ఇచ్చుటకు ఏర్పాటు చేయబడినదనియు డెయిలీమెయిలు పత్రిక వ్రాయుచున్నది.

సంస్థానాధీశుల విచారణసంఘము

౨౩ తేదీని సంస్థానాధీశుల విచారణ సంఘపు సభ్యులు ఉదయము రాంపూరుకు వెళ్లిరి. రెండు దినములు రాంపూరులో ఉండి ఢిల్లీకి వచ్చి తుది కార్యక్రమం పాటియాల వెళ్లెదరు. పాటియాలనుండి బికనీరు వెళ్లెదరు. విచారణ సంఘమువారు ప్రధమమున రాష్ట్రములందు పర్యటన మొనర్చి ప్రముఖులతో ఇష్టాగోష్ఠి సంభాషణల సలిపి ఎన్నికల సక్రమమును విచారించి సలిపెదరు

యావజ్జీవము వాగ్బంధము

క్యాన్నీలు ప్రాంతపు అనువాడు ౩౦ సంవత్సరములనుండి నోరువిప్పి ఒక మాటయైన బలికియెరుగడు. అతడు చనిపోయె. ఇతనిని మౌని అనెదరు. ౩౦ సంవత్సరముల క్రితము ఇతడు తన జీవితమువంతయు ప్రార్థనతో గడపుచుండెను. ఒకప్పుడు భార్యతో తగవులాడి ఆమె నిండు జీవముతో హతమగుగాక యని శపించెను. ఆ ప్రకారము ఒకనాడు ఇల్లు అంటుకొని ఆమె ఇద్దరుపిల్లలతో మంటలలోబడి చనిపోయెను. ఈ పాపమునకు పరిహారము జెప్పవలెనని ఇష్టదేవతను ప్రార్ధింప వినోదముతో భార్యను ఘోరశాపము పాల్సేసినందున ఇకనుండి ఎన్నడును మూగిగానే జీవింపవలెనని ఆజ్ఞాపించె. ౩౦ సంవత్సరము లాగునే గడిపి తుదకు జనవరి ౨౦వ దినమున దివంగతుడయెను,

మిల్లర్ కన్య వివాహము

అస్వస్థత నందున్న యశ్వంతరావు మహారాజుగారు తన తండ్రి వివాహమును ఆక్షేపించుచు తంతి ద్వారా తన అభిప్రాయమును పంపినట్లు తెలియుచున్నది

ముస్సొలినీగారి బెదరింపు

ఇటలీలో భూస్వాములు తమ స్వాధీనములో నున్న భూములన్నిటిని తక్షణము సాగు చేయనిచో ప్రభుత్వము కింద పెడదనని ముస్సొలినీగారు బెదరించుచున్నారు. ఫ్లారెన్సులో ప్రముఖుడగు ఒక భూస్వామిని అరస్టుచేసి విచారించుచున్నారు

అమెరికా ఇంగ్లాండులకు యుద్ధము

అమెరికా నౌకాదళాధికారి ఫ్రాంకెటు గారు ఇంగ్లాండుతో యుద్ధము తప్పదనియు త్వరలో వేగా రానున్నదనియు శీఘ్రముగా ప్రకటించెను. అమెరికా బ్రిటిషు పెట్టుబడి సిద్ధాంతములో ఘర్షణలు ఏర్పడుచున్నవనియు, అందుచే ఇనిన్నియు అమెరికా ప్రకటించి నౌకాబలములన్నిటిని లేకుండ చేయుటకు ప్రయత్నించవలెనని "డైలీ హెరాల్డు" హెచ్చరించుచున్నది.

అమీరు అమానుల్లాగారు

వీరు ప్రస్తుతము ప్యారిసు పట్టణమునందున్నారు. అచ్చటనుండి జర్మనీవారి యాహ్వానముపై అచటికి వెడలనున్నారు

చీనా పరిస్థితులు

బ్రిటిషు ఫాసిస్టులు విదేశీయుల సైన్యమంతయు స్వాతంత్ర్యమునకై పోరాడుచున్న చీనా ప్రజలకు ద్రోహము చేయుచుండ బ్రిటిషు కార్మికపక్షము వారందరును సాధ్యమైనంతవరకు చీనాకు సహాయము చేయవలెనని ల్యాన్స్బరీగారిక ఇంపీరియలిజమునకు వ్యతిరేకముగా ఏర్పడిన ప్రాచ్య శాఖా సంఘమువారు వ్రాయుచున్నారు

బొంబాయి యువక మహాసభ

ఈసభ ౨౧, ౨౨ తేదీలలో బొంబాయిలో జరిగెను. కావాస్జీ జహంగీర్ హాలు నిండిపోయెను. మదరాసు, పూన, అహమదాబాదు, సింధు మున్నగు ప్రదేశములనుండి ప్రతినిధులు వచ్చిరి. మహారాష్ట్ర గుజరాతు బాలికలు కూడా ఈ సభయందు పాల్గొనిరి. మౌలానా షౌకతలీ, బరూచా, బ్రెల్వి, జమ్నాదాసు మెహతా మున్నగు ప్రముఖులు వచ్చియుండిరి. యువకుల ఆదర్శములను చెల్లెడింపు ప్రకటనలు గోడల కంటించబడియుండెను. నారీమన్ గారధ్యక్షత వహించిరి. గాంధీగారు, సరోజినీదేవిగారు, జవహర్లాలు నెహ్రూ మున్నగువారు సానుభూతి పత్రముల పంపిరి. నారీమన్ గారు గంభీరోపన్యాసము గావించిరి.

అది ముఖ్యముగ కర్మమాత్రము బోధించుచుండెను. పెద్దలయభిప్రాయముల నమలు జరుపుటకేగాని, వారి నెదిరించుట కీయువ్వనము ప్రారంభించలేదు. భారత యువకులు విదేశ ప్రభుత్వముతో నొకటియు, సాంఘికాచారములతో నొకటియు రెండు యుద్ధముల జరుపవలెను. ప్రస్తుత విద్యావిధానము గోఖ్లే, తిలకు, దేశబంధు మున్నగు జాతీయ వీరుల చరిత్రను బహిష్కరించుచు, ఎలిజబెత్తు రాణి కెంతమంది ప్రియులు మున్నగు విషయముల గఱపుచున్నది. ఇది పోవలెను. సైమను కమిషను బహిష్కరింపవలెను. బాలవితంతువుల పెండ్లి చేయవలెను. సమ్మె చేయు కార్మికులకు ప్రజలు సహాయము చేయవలెను. ఉపన్యాస మనంతరము ఉత్సాహము కలిగించెను

ఇంద్రజాల మహేంద్రజాలము

ఈ గ్రంథములో జప్పకెని గారడీ, హస్తలాఘవము, ఆంగ్ల ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, చిట్టిపెట్టె తమాషాలు, గారడీవిద్యలు మనుష్యుని మాయము చేయుట, మామిడిచెట్టును పుట్టించుట, జీవముతో సమాధి యగుట, శరీరము లేని తలచేత మాట్లాడించుట, గాలిలో మనుష్యుని నిలుపుట మొదలగు విచిత్రము లున్నవి. దీనిని మేలుకో చేయుచున్నారు. వెల రూ ౧

"సంజీవి" తాయెతు. దీనిధరించిన, ప్లేగు, కలరా, స్ఫోటకము మొ. సోకవు. కష్టములు, గండములు తొలగును, ఆరోగ్యము, బలము, తెలివి, ఆయుదము, అదృష్టమునిచ్చును. పరీక్షలో జయము కలుగును. గొప్పవారి దయనభిలించును. పని చేయకున్నచో ధనము వాపసు. అనేకమందిచే మెప్పుపొందినది. ౧కి రూ ౧-౮, ౪కి రూ ౪, ౧౨కి రు ౯లు. పోస్టేజియువారిది

షి. ఆర్. జనార్దనం నాయుడు,
ఒంగోలు. (గుంటూరు)

హైదరాబాదు బజారు ధరలు.

వేలూరి లింగయ్యా అండ్ సన్సు
వర్తకులు, కమిషన్ ఏజెంట్లు
ఉస్మాన్గంజ్ హైదరాబాదు (దక్కన్)

వివరముల కూ పోరీదు.

పల్లా — ౧౨౨ సేర్ల తూకం
సేరు ౨౦౦ తులములు.

(మాఘ శు॥ ౮)

కందిపప్పు	పల్లా	౨౯ ౦ ౦
అంకపప్పు		౧౯ ౮ ౦
మినుపపప్పు		౨౩ ౦ ౦
పెసర పప్పు		౨౪ ౦ ౦
ఎర్ర సెనగ పప్పు		౨౧ ౧ ౦
సెనగ పప్పు		౨౬ ౦ ౦
జాపురీయా గోధుమలు		౨౩ ౦ ౦
పిశి గోధుమలు		౨౧ ౦ ౦
శరబతిగోధుమలు		౨౩ ౦ ౦
బన్సీగోధుమలు		౨౪ ౦ ౦
మక్క గోధుమలు		౨౨ ౮ ౦
నాజుకరాంబియ్యము ౧ఠా		౨౫ ౦ ౦
నాజుకరాం ,, ౨ఠా		౨౪ ౦ ౦
ఉల్లిగడ్డ		౯ ౦ ౦
ఎల్లిగడ్డ సేరు ౧౨		౫ ౮ ౦
మంచినూనె సేరు ౧౨		౬రూ, ౬ ౧౨ ౦
చాలా		౯ ౦ ౦
పెసలొడిబియ్యము		౩౦-౩౫ వరకు
బాసుమతిబియ్యము పాతవి		౨౪-౬, ౨౯ ,,
అంకెలు మందం		౧౫ ౧౦ ౦
శనగలు మందం		౧౯ ౦ ౦
పుట్నాలు		౯-౯ ౮ వరకు
ధనియాలు సేరు		౫ ౦ ౦
వెండి తులా ౧౦౦		౬౯ ౮ ౦
బంగారం తులా ౧ కి		౨౫ ౧౨ ౦
సావరిను		౧౩ ౬ ౦
నోట్లు		౧౪ ౧౪ ౦
చాందీ		౧౪ ౧౨ ౦
ఫ్యాక్టరీ బియ్యము		౨౩ ౦ ౦
అకుసన్న బియ్యము		౨౪ ౮ ౦
గవుడబియ్యము		౨౦-౨౧ వరకు
తెల్ల జొన్నలు		౧౫ ౧ ౦
పచ్చజొన్నలు		౧౦ ౦ ౦
సజ్జలు		౧౧ ౦ ౦
మినుములు		౧౩ ౧౨ ౦
నెయ్యి కి ౪౦		౬౦ ౦ ౦
సన్నమిరపకాయ		౨౮-౩౦ వరకు
చింతపండు		౨౫ ౦ ౦
కొబ్బరి కాయలు చకి ౧౦౦		౪౯ ౦ ౦

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర మాఘ శు॥ ౬

శనివారము

యువక పరిబోధము

నేడు ప్రపంచమందలి జాతులన్నిటిలోను యువకశక్తి మొలకలెత్తి విజృంభించుచున్నది. కష్ట ఫలం పరులచే స్వీకృత, హీనులై యున్న జాతులకు క్రొత్త ఆశల కల్పించి, నూతనోత్సాహము నాపాదించినది. వంశ పరంపరగ దాసానుదాసులై, జాతిగౌరవము, ఆత్మవిశ్వాసము గోల్పోయిన నాటికి స్వాతంత్ర్య సముపార్జనాభిలాష, కార్యదీక్ష పొడసూపినది. వందల కొలదియేండ్లనుండి దురాచారముల త్రొక్కిడిలో నలుగుచు, శక్తిదూరులై, నాశహీనులై కూలుచున్న జాతులకు నూతన జీవనము, నూతన శక్తి ప్రసాదించినది. ఈ యువకశక్తియే భారతదేశమున నేడు పొడసూపుచున్నది. ఈ శక్తికి మేము సంతోషముతో, ఆదరముతో సుస్వాగత మొసగుచున్నాము.

యువకు లేమిచేయ గలరు? ముక్కుపచ్చలారని బాలు రేమి చేయగలరు? ఇట్టి ప్రశ్నలను అహంభావ పూరితులగు పెద్దలు వేయుచుందురు. పెద్దలు మొద్దులై ప్రవర్తించిన కోట్ల యువకులు కార్యశూరులై చూపెదరు. ముసలివారు మూల్గుచు వెనుదిరిగిన స్థలమున యువకు లుత్సాహముతో, స్వార్థత్యాగులై ముందంజ వేసెదరు. జడత్వ మాపాదించి యున్న సంఘమునకు ప్రాణము పోసెదరు. విదేశీ శృంఖలాబద్ధమై యున్న జాతికి విమోచన మొసగెదరు. భయము, దురాశ, హింసాపూర్ణమగు నేటి ప్రపంచమున శాంతి, సఖ్యము, సౌభాగ్యము నెలకొల్పెదరు. దీనికి వివిధ దేశముల నేటి చరిత్రయే తార్కాణము.

మొన్నటి యూరపు మహాసంగ్రామము జెర్మనీ దేశము సర్వ పతితము గావించినది. శత్రుసేనల వలన పరాజయము, పరాభవము గలిగినది. సామ్రాజ్య మంతయు పరుల పాలయ్యెను. దేశపు కరెన్సీ నిర్మూలము నాశనమయ్యెను. వ్యవసాయము, పరిశ్రమలు మూలబడెను. రాజ్యాంగము ముక్కలయ్యెను. దేశమంతట క్షామము ప్రబలెను. ప్రజలు యుద్ధములోను, కరువు వలనను లక్షల కొలది చనిపోయిరి. దేశమంతట భీభత్స, నిరాశ, నెలకొనెను. అట్టి దుర్భర దశలో "జెర్మను పితృభూమీ! మేము నీ పుత్రులము. మరల నిన్ను వీర్యవంతముగ జేసెదము" అని దృఢ సంకల్పముతో క్రొత్త యువకుల గుంపు బయలు దేరెను. పల్లెనుండి పల్లెకు, నగరమునుండి నగరమునకు "దిమ్మరి పిట్టలు" సంఘము పర్యటన సలిపెను. దేశమున కోరికలు నలుగడల మొలక లెత్తెను. ఉత్సాహము పొంగిపొరలెను. కార్యదీక్ష ప్రకాశించెను. నేడు జెర్మనీ మరల తేజోవంతమై విలసిల్లుచున్నది.

చెప్ప నలవిగాని దురవస్థలో క్రుంగుచున్న ప్రాచ్య దేశముల గాంచుడు. విషయ లోలురగు సుల్తానులతో, విజ్ఞాన విహీనులగు మౌల్వీలతో, విద్యాగంధము లేని ప్రజలతో, నిరంతర దాస్య జీవనులగు స్త్రీ సంఘముతో, టర్కీ యధోగతి పాలగుచుండెను. పాశ్చాత్య ప్రభుత్వములు టర్కీ దేశమును తిరస్కార భావముతో "యూరపు ఖండపు రోగి" యని పేర్కొనుచుండిరి. గత మహాసంగ్రామమున సిరోగికి అవసానకాల మాసన్నమయి యుండెను. అట్టి తరుణమున కెమాలు పాషా తనయనుచరులతో కార్యరంగమున ప్రవేశించెను. సాహసమ్ విముక్తి... అంగోరాలో జాతీయ పాఠశాలల నెలకొల్పి విజ్ఞాన చంద్రికలు నలుగడల వెదజల్లెను. కెమాలు స్వాతంత్ర్య సమరము సలిపెను. టర్కీకి సర్వతోముఖముగ మోక్షము లభించెను.

మన పొరుగింటి చైనా దేశమును గాంచుడు. ఇరువది యేండ్లక్రిందట చైనా దేశము నేక విధముల గత శతాబ్దపు భారతదేశమును బోలియుండెను. శక్తిలేక, విదేశీయుల చేతికీలుబొమ్మయగు చక్రవర్తి; జాతీయావేశము చచ్చిన ఉన్నత తరగతులు; నల్లమందు పొగలతో నిద్రబోవుచున్న కోట్ల ప్రజలు; ఇది చైనాస్థితి. అంతట డాక్టరు సన్ యాట్ సేను, తన పతితో ప్రత్యక్ష మయ్యెను. దేశమంతట రహస్య సంఘములతో నింపివేసెను. ఒక్కమ్మడి భయంకర భూకంపమువలె, దురాచారములతో క్రుళ్ళిపోవుచున్న సంఘమును, దుష్ప్రభుత్వము చేకూలిపోవుచున్న ప్రభుత్వమును, పడగొట్టి, పొంగిపొరలు జీవశక్తితో విరాజిల్లు చైనా సృష్టించెను.

ఈ శక్తినేడు భారతదేశము నావహించుచున్నది. టాగూరు, బోసు, సి.వి.రామన్, వివేకానందుడు, శ్రద్ధానందుడు, కోడి రామమూర్తి, తిలకు, గాంధి, షౌకతలీ, వారు మున్నగు మహనీయుల విజయమునకు శ్రద్ధయే ముఖ్య కారణము. వయస్సు ముదిరిన నువారికి యౌవన దీక్ష, ఉత్సాహము పీడ లేదు. కొందరి వ్యక్తులలో నిండిన ఈ శక్తి నేడు భారత యువక సంఘమునకెల్లెడ నావిర్భవించుచున్నది. అసహాయోద్యమ నాటి విద్యార్థుల వర్తనము, స్కౌటు సాహస్యము, ఆంధ్ర యువక మహాసభ, అఖిలభారత యువకసభ, భారత మహిళాసభ, నాలుగు దినములక్రిందట జరిగిన బొంబాయి యువక సమావేశము ఇందుకు తార్కాణము.

ఇది శుభావహము. పెద్దలు జరుపనోపని యువకులు సాహసించెదరు. స్వార్థ పరత్వము, అహంభావము, ముసలివారి సృష్టిని ముట్టుగప్పినవి. త్యాగము, ఉత్సాహము యువకుల సృష్టిని విశదముగను, తీక్షణముగ నుంచును. స్వార్థ నాయకులు కలతపెట్టిన పరిస్థితులను చక్కబెట్టవలె యువకులే సమర్థులు. దీనికి వారి త్యాగబుద్ధి, ఉత్సాహము దీక్షయే కారణములు.

బొంబాయి సభాధ్యక్షులగు నారిమను గారు వాక్రుచ్చినటులు నేటి యువకులు రెండు సమరము లాకేసాది సలుపవలసి యున్నది. ఒకటి రాజకీయ స్వాతంత్ర్య సమరము. భారతదేశము పరాధీనమై యున్నంతకాలము భారత జాతి కితర దేశములలో గౌరవము లభింపదు. భరతజాతి విజ్ఞానము వికసింపదు. భరతమాత ప్రతిభ ప్రకాశింపదు. ఇట్టి యమూల్యమగు స్వాతంత్ర్యమును రష్యా, ఈజిప్టు, చైనాయందు బలె యువకులే నేడు గాకున్న రేపు సంపాదించవలసి యున్నది. కాన వారు నేటినుండియు సాధన సంపత్తి నేకరింప త్వరపడవలెను.

రెండవ సమరము దురాచారముల తోడిపోరు. ముసలిది దానికంటె నిది మరి శ్రద్ధా సామర్థ్యముల నాకర్షింపవలసి యున్నది. ఏ దేశముందయినను సాంఘిక విముక్తి యువకులతో రావలసినదే. ముసలివారు మాటలతో సాగుచెడ యువకులే కార్యరంగమున మారగలరు. మొన్నటి మాతృభాండపరిషత్

"ఎవ్వరుల స్వప్రకాశమైనది భరతమాతే [illegible]

కొంతవులు మునస్వాములు. భారతమాత [illegible]

[illegible]

స్త్రీల యభ్యున్నతి రీతులు జాల అభ్యున్న[illegible]

[illegible] గమనించుడు. [illegible]

[illegible] స్వభావము [illegible]

[illegible]

మున్నగు ప్రకటనలు భవనముంతట నటించి యుండెను. ఈ సాహసము ఆత్మవిశ్వాసము యువకులసొమ్ము. ఈ యువ భావములతో, పట్టుదలతో, వివిధ ప్రాంతములందును సంఘము లేర్పఱచి యువవర్గము సాంఘిక దురాచారములలో సమరము సాగించినచో అనతి కాలములోనే తేజోరాశియగు భారత జాతియొకటి వెలువడ గలదనుట నిస్సందేహము.

స్థానికవృత్తాంతములు

లార్డు హైస్ట్రేగారు

[illegible] లార్డు హైస్ట్రేగారు [illegible] ప్రస్తుతము [illegible] హొందుచున్నారు.

హాంకిన్ గారు

ఇదివఱకు [illegible] ప్రభుత్వమునకు సంబంధించిన [illegible] ఇచ్చుటకు వచ్చినట్లు తెలియుచున్నది.

ప్లేగు

అంటువ్యాధి [illegible] పట్టణమంతటను ప్రాకియుండుట [illegible] కొంతకాలమునుండి [illegible] అనంత దాయకమైన విషయము తెలియజేయుచున్నాము.

పరిశ్రమలశాఖ

ఈ శాఖయందు పనిచేయుటకై [illegible] నియమించుచున్నారని తెలియుచున్నది

డాక్టరు హైదర్ నవాజ్‌జంగ్ గారు

[illegible] మంత్రివర్యులు నవాబు డాక్టర్ హైదర్ నవాజ్‌జంగ్ బహద్దరుగారు ప్రస్తుతము [illegible]

గ్రామసమాచారములు

గుల్బర్గా హిందూ ప్రజల విజ్ఞప్తి

(విశేషాధి)

గతవారమున మన ప్రధాన మంత్రియగు మహారాజా సర్ కృష్ణప్రసాదు బహద్దరుగారు [illegible] పర్యటనమున గుల్బర్గా నగరమునకు వెళ్లినప్పుడు శ్రీవారికొక విజ్ఞప్తి సమర్పించుకొనిరి. అందుక్రింది విషయములు కోరబడినవి.

౧. శాసన నిర్మాణ సభలో ప్రజలకు ప్రాతినిధ్యము త్వరలో ఇయ్యవలయును.

౨. గుల్బర్గా నగరమునకొక మునిసిపల్ సభాయూ (మునిసిపాలిటీ)నగరవాసుల ప్రాతినిధ్యముతో అనుగ్రహింపబడవలెను.

౩. లోకల్బోర్డు సంఘములలో ప్రజల పక్షమున ఎన్నికలుండవలయును.

౪. హిందువులకు ప్రభుత్వోద్యోగములు ఎక్కువగా ఇయ్యవలయును.

౫. [illegible] ప్రాథమిక విద్య [illegible] వలయును.

౬. ప్రాథమిక విద్య ([illegible]) [illegible] మాతృభాషలోనే నేర్పవలయును.

౭. [illegible] విషయమున ప్రభుత్వమువారు [illegible] తొలగించవలయును.

౮. ప్రారంభవిద్య [illegible] ప్రజల [illegible] ప్రభుత్వ సహాయము [illegible] వలయును.

౯. మత [illegible] ఏర్పాటులు చేయవలయును.

౧౦. మత [illegible] హిందూ [illegible] నివారించవలయును.

౧౧. గుల్బర్గాలోని [illegible] దేవాలయము [illegible] దేవాలయము యొక్కయు [illegible] వాని పూర్తిచేయించవలయును.

ఈ విజ్ఞప్తి [illegible] నుండి "[illegible]" పత్రికయందు [illegible] ప్రకటింపబడినది. ([illegible] ౧౩౩౪ ఫ)

పై విజ్ఞప్తి శ్రీ మహారాజా బహద్దరు గారు అవసర పూర్వకముగా [illegible] పై విషయములలో [illegible] వానిని [illegible] శ్రద్ధవహించెదమని [illegible] ప్రభువుగారి [illegible] వెలువడింది

ఇతర విజ్ఞప్తులు

శ్రీవారి మద్దిర [illegible] చేసిన గ్రంథాలయము [illegible]

[illegible] శ్రీవారు [illegible] ప్రత్యక్షముగా [illegible] పరచిరి

తెల్లాపురము

[illegible] జిల్లా [illegible] శ్రీవారు [illegible] స్థానిక దేవాలయము యొక్క [illegible] గూర్చియు, [illegible] గూర్చియు, [illegible] విషయము [illegible] గూర్చియు, లోకల్బోర్డు సంఘములలో ఎన్నికల పద్ధతి ప్రవేశపెట్టుట గూర్చియు, [illegible] సభాయూ (మునిసిపాలిటీ) స్థాపించుట గూర్చియు, శాసననిర్మాణ సభయొక్క సంస్కరణము గూర్చియు [illegible] శ్రీవారు [illegible] ప్రత్యక్షముగా [illegible]

ఉస్మానాబాదు

[illegible] జిల్లా [illegible] శ్రీవారికి [illegible] సమర్పింపబడినది. [illegible] స్థానికములగు అవసరములను గూర్చియు, లోకల్బోర్డు సంఘములలో ఎన్నికల పద్ధతి ప్రవేశపెట్టుట, ఎన్నికల పద్ధతితో మునిసిపల్ సభాయూలను [illegible] స్థాపించుట, శాసన నిర్మాణ సభలో ప్రజా ప్రాతినిధ్యము [illegible] ప్రవేశపెట్టుట [illegible] శ్రీవారు లోకల్బోర్డు సంఘములలో ఎన్నికల పద్ధతి ప్రవేశపెట్టుట [illegible] విషయములను [illegible] వాత్సల్యముతో [illegible]

శ్రీ ప్రధానమంత్రిగారిచ్చట [illegible] ప్రదేశములను చూచిరి. ఎచ్చటికి వెళ్లినను ప్రజా క్షేమము [illegible] విచారించిరి. ప్రజల విజ్ఞప్తులను [illegible] మత [illegible] ప్రభువు గారి వివిధ [illegible] ప్రజల ఆనో[illegible] వెలుగ [illegible] సూచించిరి.

గ్రంథాలయమహోత్సవము

శ్రీవారు గుల్బర్గా గ్రంథాలయము [illegible] శంఖుస్థాపనము [illegible] గుల్బర్గా [illegible] రాజము [illegible]

"గ్రంథాలయములు విజ్ఞానాభివృద్ధికై [illegible] అవసరమైయున్నవి. [illegible] లాభము [illegible] గ్రంథాలయములు [illegible] జిల్లా [illegible] ప్రధాన [illegible] పెద్దపెద్ద గ్రామములందును [illegible] చెప్పవలసియున్నది"

నిజాం రాష్ట్రములోని ఆంధ్రదేశమందు గ్రంథాలయోద్యమాభిమానులగు వారందరు శ్రీ [illegible] మెసగగలరని మా విశ్వాసము [illegible] గ్రంథాలయోద్యమమునకు [illegible]

అయ్యలరాజు రామభద్రుఁడు

(క్రీ. శ. ౧౫౩౫—౧౫౬౦)

(ఆర్. వి. శాస్త్రిగారు)

"ధారాశుద్ధి ప్రసిద్ధిగాంచి భువనశ్లాఘ్యస్ఫూర్తి వర్తిల్లగా
దోరంబైన రసస్థితిం దనరి విఖ్యాతాలి కావ్యంబులో
బారంబైన విశేష్యకావ్యమయి రామార్థ ప్రాపించిన
ప్రారంభోరు ప్రబంధమట్లు భళ పద్యాక్రాంతమయ్యెం దన
గన్" రామాభ్యుదయము.

ప్రబంధరచనా చతురుఁడని ప్రసిద్ధిపొందుటయేగాక పద్యమున పద్దెనాలు విద్యానాసంబద్ధములను తెలియఁజేయుచు రచించిన, అయ్యలరాజు రామభద్రుఁడు, శ్రీకృష్ణదేవరాయల యాస్థానమందుండెనని, అష్టదిగ్గజములలో నొక్కఁడని ప్రసిద్ధిగాంచి వెలసియున్నాడు. ఇతఁడు కడపమండలములోని యొంటిమిట్ట గ్రామనివాసుఁడై, అచ్చటి వీరరాఘవస్వామికి సంకితముగా నొక శతకమును రచించినట్లు, ఆంధ్రకవుల చరిత్ర తెలుపుచున్నది. ఇతఁడు వేలనాటి నియోగి, వైష్ణవమతాభిమాని. అక్కయామాత్యుని పుత్రుఁడు. ఇతని తాతయగు 'తిప్పయామాత్యుఁడు' శ్రీమదొంటిమిట్ట రఘువీరశతక నిర్మాణకర్తయైనట్లు, రామాభ్యుదయములోని యాశ్వాసాంత గద్యములలో మనకు విదితమగుచున్నది. ఇతని గురువు పరవస్తు మునిమ్మడి వరదాచార్యుఁడు. జనపరంపరగా వచ్చుచున్న కథలు తప్ప నింతకన్న నెక్కువగా తని సత్యమైన చరిత్రము నుదెలుపు నాధారమేదియు లేదని తోఁచెడిని.

పూర్వోక్త వ్యాఖ్యాతశతకము గాక. యితఁడు రచించినవి మఱి రెండు గ్రంథములు కలవు. అందులో నొకటి 'సకలకథాసారసంగ్రహము' దీనిని సంస్కృతమున కృష్ణదేవరాయలు రచించి, అయ్యలరాజు రామభద్రుని ప్రేరేపించి తెలుఁగున రచింపుమని కోరినట్లు కవి గ్రంథావతారికయందు వ్రాసికొనెను. కాని దానిని పూర్తిచేయక మునుపే రాయలు చనిపోవుటచేత, దైవమునకిచ్చి వేదికపైకెక్కించి రాయలకంకితమియ్యక రే దానిని ముగించెను. శ్రీకృష్ణదేవరాయలు యాస్థానకవులలో వచ్చిన మనరామభద్రుని ఉవితములోని యుత్తరభాగము నితరుల వ్రాఁతలయందుల గాలము గడుపవలసిన వాఁడయ్యెను.

ఇతఁడు బహుసంతానవంతుఁడై యెగిన రాజాదరణలేమిచే మిక్కిలి బీదవాఁడై గు॥ తుప్పలరాజు మొదలగు వారిపై చాటుపద్యములల్లి యుదరపోషణ చేసుకొనుచుండెను. ఇందువల్ల యితనిని జనులు పిల్లల రామభద్రుఁడని పిలుచుచుండుట గలదు. ఇతఁడు రాయల యనంతరము వలచేర్చబడి సదాశివరాయలు జీవించి యుండుటచే ఆతనికి రామాభ్యుదయమను నొక ప్రబంధమును రచించి, రాయల యల్లుఁడగు రామరాజు మేనల్లుఁడైన గొబ్బూరి నరసరాజున కంకితమిచ్చెను.

అష్టదిగ్గజములలో నొకఁడని కవిపరీక్షలలో కొందఱు ఇతని గ్రంథములను రాయల కంకితమియ్యక యుండుటకిచ్చుటచే వారు రాయలరాజ్యాంతకాలమున బాలకవులై తదనంతరమున, ఆంధ్రవాఙ్మయమున వ్యాకరణములను దగిన ప్రబంధకావ్యరచన చేయుటచే ప్రబంధయుగ నిర్మాతలై కీర్తి వహించిరి. మనరామభద్రకవి యుతనిట్టి వారిలో నొకఁడై యుండెనని నాయూహ. ఇందువలన రాయల కాలమునందలి యుక్తి వీరి నందరి నొక్కటిగా స్థానమందున్నవారినిగా జనులు వాడుకొనుచుండెనని తోఁచెడిని.

ఇతఁడు, నను చరిత్ర గ్రంథకర్తయగు భట్టుమూర్తియను నామాంతరముగల రామరాజభూషణుని ప్రతిస్పర్థియన్న వాదమును గురించి చెప్పు కథ లనేకములు. ఎప్పుడు నితనిమనోహరముగా నుండును వానిని జనులగోచుచుందురు కీ॥ శే॥ గురజాడ శ్రీరామమూర్తి పంతులుగారి కవుల చరిత్ర వాడుకగును ఇతఁడు నను వాగిన శతాబ్దమధ్యమున నుండెనని వరిశోధనలందరు శాస్త్రీయముగా నొప్పుకొనియున్నారు. ఇతనిమరికొన్ని వ్యవహరణ విశేషములను గురించి యింతకు చెప్పవలసియున్నది. ఇతఁడు బాల్యమున రచించిన రఘువీరశతకము నెవ్వరు చూచినట్లు స్పష్టముగా తెలియుటలేదు. రెండవ గ్రంథమగు సకలకథాసారసంగ్రహము సంస్కృత గ్రంథమున కాంధ్రీకరణమని యిదివరకే చెప్పఁబడియున్నది గదా! ఇది శ్రీరామ ప్రభృతిపుత్రులగు గల తొమ్మిది యాశ్వాసములు గల గ్రంథమై యున్నది. ఇది దీని తరువాత గ్రంథమగు రామాభ్యుదయమంత ప్రౌఢముగా నుండక వ్యాకరణదుష్టమై యున్నదని వీరేశలింగం పంతులుగారు వ్రాసియున్నారు. ఇందలి పద్యములను బోలిన పద్యములు రామాభ్యుదయమున కొన్ని కలవు. ఈ గ్రంథము నవతారికయందే కవి, తాను గ్రంథరచనకు పూనుకొనుటకు గారణము వ్రాయుచు నన్నయ, తిక్కనాది కవులవలె కవిత చెప్పలేకున్నను తనకు దోచినట్లు ఇతరాది కవులు గద్యములు చెప్పక యూరకుండలేదనియును, పెద్దలైనవారు వారి కావ్యము తెప్పలుగను భిగపడకుండుటకై చెలువారనియును, వ్రాసి స్వాభిప్రాయ ప్రకటనము గావించికొనియున్నాఁడు.

ఇతని మూడవ గ్రంథమును మనకు తెలిసినంత వఱకు కడపటిదియు నైనది 'రామాభ్యుదయ'మను మహా ప్రబంధము శ్రీరాముఁడరణ్యవాసానంతరమున రావణుని జంపి తన రాజధానియగు అయోధ్య నగరమునకు సీతా లక్ష్మణ సమేతుఁడై వేంచేసెనను శ్రీరామాయణ కథను యెనిమిదాశ్వాసముల ప్రబంధముగ దీనిని కవి రచించెను. ఈ కావ్యమునుబట్టి యీతనికి సంస్కృతాంధ్ర భాషలయందపారమైన పాండిత్యము గలదని మనము తెలిసికొనఁగలుగుచున్నాము. ఇతనికి సంస్కృతభాషాభిమాన మెక్కువని తెలుపుటకు గల నిదర్శనములలో రామాభ్యుదయమున గల కొన్ని పద్యములు పాదలిముగ సంస్కృతభాషయందే రచించుటొకటని చెప్పవచ్చును. అట్టి కొన్ని పద్యములను కేవల యాచ్ఛిక భాషయందే రచించినవియు లేకపోలేదు. ఈ కవికి శబ్దాలంకార ప్రీతి మెండుగా గలదని యీ గ్రంథము ఋజువు చేయుచున్నది. అర్థాలంకారములలో నొక్కఁడు యుపమాలంకారమె యింతేకు కడు రమ్యముగా ప్రయోగించినట్లు నా బుద్ధికి గోచరమగుచున్నది. మొత్తముమీఁద నితని కవిత్వము ప్రౌఢమై నిర్దుష్టమై, నిర్గళ కవితాధారోపపన్నంబై వెలుఁగొందుచున్నది. కావుననే యీతఁడష్టదిగ్గజములలో నొక్కఁడని చెప్పఁబడినియున్నాఁడు.

ఇందలి మఱొక విశేషమేమనగా కవి వృద్ధులను కొందఱు తమ కావ్యములందు యుద్ధప్రస్థానములను స్వర్గపటములను వాడవలసి వచ్చినది కాని యీతని యీ కావ్యమునందట్టి హాస్యపూర్వార్ధ స్వర్థపదంబులెక్కువగా గానవచ్చుటలేదు. అయినను దీనిని నాందుదరంగ విధుని పద గుంభనంబులతో పోల్చుటం తమకు కృపని తోఁచదు. ఇందలి పంచమ షష్ఠమాశ్వాసములతి మనోహరములై కావ్యపఠనాసక్తులకెంపు గొల్పుచుండును. సకలకథాసారసంగ్రహ గ్రంథావతారికలో కవితనుండి వ్రాసిన విధమును తెలుపుచు నితఁడు రచించిన యీ క్రింది పద్యముతో నిది ముగించుచున్నాను

"చ॥ అరవిరి గుబ్బచన్నుఁగవ బయలు పడనీక యొయ్యరంగ సురసరుచయుగ్మము వ్రాలె యిగురాకుమో గాకయు సాంద్ర దోషు రక్తి సరాగ కన్నుఱె నొకోయి యిదియు గానిపించినకా! సరసులు మెత్తురటు వలెనె జాణలు గడు రంజిలుగ్గ"

సనాతన ధర్మమహాసభ

ప్రచారమునకు లక్షరూప్యములు ప్రత్యేకించబడుట

అలహాబాదు, జనవరి ౨౦— మాఘమేళా మహోత్సవ సందర్భమున అఖిలభారత సనాతన ధర్మ మహాసభ సమావేశము జరుప ఏర్పాటులు చేయబడినవి. నేటిదినము సాయంకాలము ౫ గంటలకు సభ ప్రారంభమయ్యెను. బెంగాలు బీహారు ఒరిస్సా గుజరాతు మద్రాసు రాజపుతానా బొంబాయి ఆదిమదరాసు మున్నగు ప్రదేశములనుండి ప్రతినిధులు వచ్చియుండిరి మాఘమేళా ఉత్సవమునకు వచ్చిన లక్షలమంది యాత్రికులు మహాసభకు వచ్చిరి. అతివిశాలమగు పందిళ్లు నిర్మింపఁబడెను వారికి భజన గానము పందిళ్లున్నవి. జనులంతయు ఈ మూడు పందిళ్లలో హరికథలు చెప్పబడును ప్రచారకులు ఉపన్యాసము లిచ్చుటకు మఱియొక ప్రత్యేకపు పందిరి నిర్మింపఁబడినది. యాగశాలయందు ౭౫ మంది బ్రాహ్మణ పండితులు నాలుగు వేదములు ౧౮ పురాణములు స్మృతులను పారాయణ మొనర్చెదరు. పారాయణము వారము దినములలో ముగియును.

పండిత మాలవ్యాగారు అధ్యక్షులుగ ఎన్నుకోబడిరి మహాసభ విజయముగోరుచు కాంచీకుంభకోణ పీఠముల శంకరాచార్యులు, అళ్వారు, కోట, బాన్స్వార, మైసూరు, ధోల్పూరు, భరతపూరు, గ్వాలియరు మహారాజులు, మఱి అనేకమంది ప్రముఖులు పంపిన తంతివార్తలు చదువఁబడెను.

తీర్మానములు

పిమ్మట ఈ క్రిందితీర్మానము ఆమోదింపఁబడెను—భారత దేశమునందంతటను సనాతన ధర్మముల విషయమై ప్రచార మొనర్ప ఈసభవారు తీర్మానించుచున్నారు ప్రతి గ్రామమునందును ప్రతినిధిసభలు చేర్పరుపవలెను. అన్ని రాష్ట్రములందును ప్రతినిధిసభ చేర్పరుపవలెను. ౫౦ ప్రచారకులను సభవారు నియమించుచున్నారు

౧౯౩౭ సంవత్సరమున ప్రచారము సలుప లక్షరూప్యములు మంజూరు చేయఁబడెను

విద్యార్థులపోటీ

ఇంగ్లాండులో క్రొత్తగా యేర్పడిన భారత విద్యార్థి సంఘమునకు ప్రతికూలముగ బ్రిటిషు విద్యార్థుల సమావేశమై భారతీయ విద్యార్థులను రామే యనుకొనిరి చుటలుల ప్రయత్నించుచున్నారు బ్రిటిషు ప్రజలో భారత విద్యార్థులను సాగించుటకు ప్రయత్నించుచున్నారట

క్రేడు యూనియన్ వారి అసమ్మతి

రాయలు కమీషను సభ్యుఁడగు మేజరు అట్లీ నిరోధాజక వర్గమునకు పెద్దయగు క్రేడ్సు కౌన్సిలుకు క్రేడ్ యూనియనును సమివాన్ని అధ్రినిల్లి రాయలు కమీషనులో చేర్చుకొనుటకు అసమ్మతిని తెలుపుచు ప్రకటనమును ఇచ్చిరి.

దక్కన్ మానవ సేవా సమితి

సికింద్రాబాదు

సికింద్రాబాదులో ప్లేగు వ్యాధి ఈ సంవత్సరము అగస్టు నెలయందు ప్రారంభించి, తరువాత ప్రబలెను. ప్రజలెల్లరును చుట్టూవున్న చిన్నకుంట పెంకుల పల్లె గ్రామము విడచి నలుదిక్కులకు వెళ్లి కుటీరములు నిర్మించుకొని కొలము గడపుచుండిరి. వారితో బాటు మానవ సేవాసమితి వారు జేరియున్నారు. అట్టియ్యెడ వారి ప్రచారమును మానక ఎట్టి సత్కార్యమును జేయుటకై ఆ సంఘము స్థాపింపబడినదో అట్టి కార్యములయందు అశ్రద్ధవహింపక మిక్కిలి దీక్షతో వారి నిరయ కార్యముల నెరవేర్చుచుండిరి. ప్లేగు వ్యాధి వచ్చినట్టు ఔషధము లేదని కొందరభిప్రాయపడుచున్నారు గాని ఈ వ్యాధిని రూపుమాపుటకై ఆయుర్వేదజ్ఞులు తగిన ప్రయత్నములను జేయుచు తగిన యౌషధములను జేయుచునే యున్నారు. ఈ సమితివారు అట్టి వైద్యరత్నముల ద్వారా నొక యౌషధమును తయారు చేయించి ప్రసిద్ధ స్థలములయందుంచి బీద రోగులకుపయోగ పడునట్లేర్పాటు చేసి యున్నారు. ఈ విషయమై విశేష పరిశ్రమచేసి మాకు సాహాయ్య మొనరించి శ్రీ యస్. శ్యామా రావుగారికి, ఆంజయ్య గుప్తగారికి మా కృతజ్ఞతా పూర్వక వందనము అర్పించుచున్నాము. ఇంతకు పూర్వము దోర్నగార్డు ము సికింద్రాబాదుకు విచ్చేసిన యొక మశియాళి దేశస్థుడు తన ఉద్యోగము దొరకనందున భార్యా పుత్రులను సికింద్రాబాదునందే విడచి దేశాంతరము వెళ్లిన తరువాత ఆ సంగతి విన్న వారమై అతని భార్యా పుత్రుల జీవనార్థ్యము జాడబాలక చందాలు పోగుచేసి వారికి శ్రమలేకుండా స్వస్థానమునకంపితిమి. ఈ సందర్భములో సాహాయ్యమొనరించి హైమనాసు హోటల్ యజమానుడగు కృష్ణప్పగారికిని శ్యామా రావుగారికిని వందనములొనరించుచున్నారము.

ఇంతియగాక ఈ సమితివారు ఈ సంవత్సర కార్తీక బ॥ ౧౧ సోమవారము ఉదయము ౯-౩౦ గంటలకు ఢిల్లీ హిందూ మహాజన సభవారి కోరిక ప్రకారము పెరేడు మైదానములోనుండు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయమున నొక సభ జరిపి దానియందు నైజాము కాలేజి ప్రొఫెసరగు బ్రహ్మశ్రీ రాయప్రోలు వెంకటసోమయాజుల వారిచే భగవద్గీత యుపన్యాసమును జేయించిరి. సోమయాజుల వారి పాండిత్యమెంతయు శ్లాఘనీయము. మరియు న్యాయవాదులైన బ్రహ్మశ్రీ బాలకృష్ణా రావుగారు దుపన్యసించిన భగవద్గీతా యుపన్యాసము హిందీభాషలో సభవారికందరికిని ఆనందానుభూతిని కలుగజేసెను. ప్రతిసంవత్సరమీదినమున నైజాం రాష్ట్రీయులెల్లరును తమతమ గ్రామములయందిట్టి యుపన్యాసముల శ్రద్ధతో జరుపుటకై ప్రార్థించుచున్నారము. ఆదినమున నేమా ఆనాటి సభయందు వక్కాణించిన ప్రకారము హిందువులైన మనకందరికిని ఇట్టి భగవద్గీతా శ్రవణమువలన శ్రేయోభివృద్ధి గలుగును. ఆనాడా సభకు విచ్చేసిన మహాగా నిర్వహించిన. కైలాసశరభయ్య, బచ్చుపీరన్న శ్రేష్ఠులు మొదలు గాగల మహాశయులకందరికిని మేము కృతజ్ఞులము.

ఇట్టి సహాయములను మేము పొందుచుండినచో భవిష్యత్కాలమునందును ఉత్సాహపూరితులమై లోకోపకారార్థమైన పనులను చేయుచుందుము అని ఎక్కింగల వారమై యున్నారము.

ఈ సభజరిగిన వారములో బాబు బాపిరాజు అను పిళ్లె కుటుంబములో జేరిన వాడు షణ్ముఖునామధేయుడగు నొక వ్యాధిగ్రస్తుడు దారిద్ర్యదుఃఖము ననుభవించుచుండగా ఈ సమితివారమగు మేము వెళ్లి సివిల్ ఆసుపత్రియందు రోగిని యుంచి, ఇంటియందున్న అతని భార్యా పుత్రికల పోషణార్థమై కొంతద్రవ్యమును చందాలు మాసికముగా ఏర్పాటు చేసి పోషించుచుండగా కొంతకాలమునకా రోగి ఆసుపత్రియందే పరలోకగతుడయ్యెను. అతని దాహన సంస్కారాది క్రియలన్నియును మాచే నిర్వహింపబడి అతని కుటుంబపోషణ నేటివరకును, మాచేగావింపబడుచున్నది. వర్తమానమందునను నేటివరకు వారిబంధువులెవ్వరును రాలేదు. వీరిభారమును మేమెంత కాలము వహింపవలయునో తెలియకున్నది ఇట్టి సందర్భమందు మాకెంతయో సహాయమొనరించిన మహబూబు కాలేజి ప్రిన్సిపాలుగారగు యం. హనుమంతరావు నాయుడుగారికిని. కాలేజి యుపాధ్యాయులకందరికిని, సబ్ డివిజనల్ ఆఫీసరు గారగు పార్థసారథి నాయుడుగారికి మా కృతజ్ఞతా పూర్వకముగ వందనములర్పించుచున్నారము.

ఇదిగాక మరి పికెట్టు గ్రామమునకు ప్రక్కను యున్న ఆనువది దెబ్బదికుటుంబముగల నిరుపేదలైన ఎరుకలవారి బాలురకును, బాలికలకును విద్యగరపుటకును పెద్దవారిక్షరము గరపుటకును నెలకు ౧౫౹ రూప్యముల వేతనమును నియమించి యొక యుపాధ్యాయునేర్పాటు చేసితిమి. ఆతను రెండు నెలల నుంచి పాఠశాలా కార్యములను బహుజాగ్రత్తతో నిర్వహించుచున్నారు. విద్యార్థులకు పుస్తకములు పలకలు మాచే నియ్యబడినవి ఈ రోజువరకే మాచే ప్రార్థింపబడి రావుబహద్దూర్ ముస్తాల వెంకటకృష్ణయ్య శ్రేష్ఠిగారు దయచేసి వచ్చి అనాథబాలురుజాతి ఆ బీద విద్యార్థుల కుటుంబములు పోషించుటకును ఆ బీదకుటుంబములకు గృహనిర్మాణములకొరకు కంటోన్మెంటువారి యనుజ్ఞకొరకు ప్రయత్నింపు చేయుటకు వనిచ్చు వాగ్దాన మొనరించిరి.

ఈ ఎరుకల జాతిబాలురకు విద్యాభివృద్ధికై ప్రథమమున శ్రీయుత: నరసింహులు నాయుడు గారు (సబుడివిజనల్ ఆఫీసరు) యుత్సాహపూరితులై కొంత ప్రయత్నములు సలుపుచుండగా, ఎవరు పాఠశాల

చందాదారులకు సంచితరుణము!

స్వాగతము!!

గోలకొండ సంచిక

ఇంక ౫ మాసములకు మా పత్రికయొక్క ౬ వ సంవత్సరము ప్రారంభమగును. అప్పుడు ప్రత్యేక సంచిక యొకటి వెలువడును.

౧౦౦ పుటలకు పైగా నుండును. అనేక చిత్ర పటములతో నుండును సుప్రసిద్ధ పండితులు వ్రాయుదురు. వ్యాసములు, శాస్త్రచర్చ, పద్యములు, కథలు, చారిత్రిక పరిశోధన విషయములుండును.

చందాదారులకు ౧౦ అణాలు మాత్రమే. ఇతరులకు ౨ రూపాయలు.

ప్రకటనలు పంపువారిప్పుడే పంపుడు. ప్రకటన ధరలు చాల చౌక.

వివరములు తెలిసికొన గోరువారు— మేనేజరు
గోలకొండ పత్రిక
హైదరాబాదు.
అని వ్రాయుడు.

ను అభివృద్ధి నొందించెదమని బలికి క్రైస్తవమత ప్రచారకులు వానిని గైకొని క్రైస్తవబోధను, ప్రార్థనలను ప్రారంభించిరి. సనాతన హిందూమతమునకును, సాంప్రదాయములకు చెందినవారై వెనుకబడియున్న యీ జాతివారు యీ పాఠశాల మూలమున క్రైస్తవమతావలంబులగుదురను యుద్దేశ్యముతో రెండుమూడు మాసములనుండి, ఈ సమితివారి కార్యముచక్కనౌను కొనిరి. మొన్ననే శ్రీయుత చీకోటి వీరన్న శ్రేష్టిగారు దయతో పలకలను, పుస్తకములను, బలపములను పెందలగు ప్రాతిపదికగముల నొసంగి మాకు ఎంత సాయముచేసిరి.

ఇట్టి రావుబహద్దూరు గారికిని, చీకోటి వీరన్న గారికిని మాకీవిషయమై గొప్పసహాయము నొనర్చుచున్న బాజీ కృష్ణరావు బిరుదు బియల్ గారికిని మాకెంతయో ప్రోత్సాహపరచుచూ మాతోపాటు శ్రమపడు చున్న శ్యామారావుగారికిని, యింజినీర్లంగు శాఖలో రిటైరైన పిక్కిలి కొపురస్తులగు మహారాజశ్రీవరినింహులుగారికిని మేమెంతయు కృతజ్ఞులము.

ఇట్లువిధేయుడు
వేదమత్స్యనరసింహము సెక్రెటరి.
దళితమానవసేవాసమితి
సికింద్రాబాదు

ప్లేగుకు భయపడ పనిలేదు

వైద్యరత్న

పండిత డి. గోపాలాచార్యులవారి సుప్రసిద్ధ

ఆయుర్వేద ప్లేగు ఔషధములగు

హైమాది పానకము

శతధౌతఘృతము

30 సంవత్సరముల నుండి భారత దేశమందలి అన్ని ప్లేగు ప్రాంతములందును ఉపయోగింపబడుచు ప్రఖ్యాతి గనుచున్నది.

సెట్టు 1కి రు 2—2—0

నేడే ఒక సెట్టుకు వ్రాసితెప్పించుకొనుడు.

భృగువటి

(అత్యద్భుత సెగరోగ నివారిణి)

ఎంత కాలము నుండి ఉండిన ఎట్టి సెగవ్యాధి కైన, ఎట్టి పథ్యము లేక ఉపయోగింప వచ్చును, స్త్రీపురుష భేదములనెపనరము. క్రొత్తగ సంభవించిన సెగ వ్యాధికి 24 గంటలలో గుణముచూపును వెల ఒసా 1కి రు 6—12—0 క్యాటలాగు కోరినవారికి ఉచితముగపంపబడును చురుకైన ఏజంట్లు కావలెను

ఆయుర్వేదాశ్రమము

151, గోవిందప్పనాయక వీధి జి.టి.

పోస్టుబాక్సు నెం 287, మదరాసు



హాస్యలత

—

అబద్ధము

పంతులు కొరిపంగా—అదిగో మళ్ళీ అబద్ధం ఆడుతున్నావ్ అబద్ధమాడతే ఏమౌతుందో తెలుసునా?

బాలుడు నిర్లక్ష్యభావంతో—అవునండీ! నరకానికి వెళ్లాను.

పంతులు—కాదురా కోదండం ఎక్కిస్తారు.

* * * *

భార్య—పెండ్లియయి నేటికి పదేళ్లయినాయి కదండీ!

భర్త—అవును. మనయుద్ధమారంభమయి ౧౦ సంవత్సరాలయినాయి

భార్య మొఖం చిట్లించుకొని—ఏమిటీ మాటలు?

భర్త—కాదు కమల! జీవిత సమస్యలతో సమరంఅని నా యభిప్రాయం

వినయము

కూతురికి వరుని వెతకుచున్న యిల్లాలు:—ఏమండీ! సూర్యారావు చాలా వినయం విధేయత గలవాడు కదండీ!

అపటుంగ వేలను భర్త—అవును, నాతో అతను అట్లాగే చెప్పేడు.

* * * *

బహుమానము

తండ్రి—నీవు పరీక్ష ప్యాసుఅయితే నీకొక సైకిలు కొనియిస్తానని చెప్పేను కాని నీవు ఫెయిలై పోయినావు. సంవత్సరమంతా ఏంచేస్తుంటివి?

కొడుకు—లేదండీ! నాన్నగారు, సైకిలు తొక్కడం నేర్చుకొంటూ ఉంటిని.

* * * *

ప్రియుడు

అతి గాఢముగా ప్రేమించు మన్న ప్రియుడు.—మేరీ! నిన్నువిడిచి ఒక్కక్షణంకూడా ఉండలేను గట్టూపుట్టూ, గాలీధూళీ, ఎండావానా, వీటైనాసరే నన్నాపలేవు

మేరీ—అవును జోసెఫ్! నిన్ప్రేమవాక తెలీదా! పదేగాని, రేపు వేసవిన ఒకసారి వద్దూ. పూలచెట్లకు నీళ్లు పొయ్యాలి.

ప్రియుడు, నవ్వుచు.—అట్లాగేకాని ప్రొద్దున్నే చలిగా ఉంటుందేమో?

* * * *

మతేమ

శ్రద్ధతో క్రైస్తవ క్లాసుకు వచ్చువు, గుడికి పోవుచున్న హిందూయువకుని జూచి.

ఫాదిరీ—ఏమండీ నారాయణరావుగారూ! క్రైస్తవ మతంయెడ్ల మీకేవిధమైన ఆక్షేపణగాని, సంశయం గాని ఉన్నాయా?

నారాయణరావు—లేదండీ!

ఫాదిరీ—అయితే క్రీస్తుమతం ఎందుకు స్వీకరించరూ?

నారాయణరావు—అంత అవసరమని నాకు తోచలేదండీ!

ఫాదిరీ—అన్నిమతాలు సత్యమైనవని మీ యభిప్రాయమా? ఏమిటి?

నారాయణరావు—అబ్బే! అంత చాదస్తుణ్ణి గానండీ, అన్నిమతాలు ఒక్కలాటి బూటకాలేనండీ.

* * * *

కోపముతో తండ్రి—వెధవా! ఎందుకుపనికి రావురా,

కొడుకు—లేదు, నాయనా, నీవు పొలమును తున్నావు తిండికి పనికొస్తాను.

మాటదాటని ప్రియుడు

ఎంత చెప్పినా, వినని ప్రియుని జూచి మాలతి—ఇదిగో తారకం, నేచెప్పిందెల్లా తప్పకుండా చేస్తావుకదూ?

తారకం.—అవును మాలతీ తప్పకుండా చేస్తాను

మాలతి—సరే, ఇక రేపట్నుంచి మాయింటికి రాకు

* * * *

ఫాదిరినిజూచి, విధవ—ఫాదిరిగారూ! గుడిలోని మీ ప్రార్థన నాకేమి యింపుగాలేదండీ?

ఫాదిరి—అప్రార్థన మీకు కాదండీ! భగవంతునికండీ!

సులోచనములు.



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా. అట్టిముఖ్యవస్తువు రోగ నివారణమై దోష నివారణమై గాంచుట తమకు యోగ్యులకు విశదమే గదా.

అవి మీయారోగ్యతకెంత హేతు భూతమో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండినను చూత్వారము పుందిరుచునటుండి అతిక్వరగ నలసిపోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నివృత్తిచేయు మందు యేది? ఈ రోగములు దూరమగుటకు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు. మావద్ద ప్రఖ్యాతనొందినను

రావల్ సులోచనములు కొంటిని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక

హైదరాబాదు దక్కన్

సంవత్సరమునకు చందా రు. ౭-౦-౦

అర్థసంవత్సరము „ ౪-౦-౦

విడి పత్రిక ౦-౧-౮

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazar, Hyderabad Dn.